మేటి రచయిత కృష్ణస్వామి

ప్రజాశక్తి- కడప అర్బన్ : విజ్ఞానాన్ని, యుక్తిని మేళవించి బాలసాహిత్యాన్ని సృష్టించిన మేటిరచయిత ఆర్.సి.కృష్ణస్వామి రాజు అని విశ్రాంత తెలుగు పండితులు డాక్టర్ నెమిలేటి కిట్టన్న (తిరుపతి) అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో 145వ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ కథాసాహిత్యానికి వన్నె తెచ్చిన కథకుల్లో ఆర్.సి. కృష్ణస్వామి రాజు ఒకరని, బాలసాహిత్యకర్తగా కూడా ఆయన గురుతరమైన బాధ్యతను నిర్వర్విస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు ఆయనవి చిన్నాపెద్దా కథలు 650 దాకా వివిధ పత్రికల్లో ప్రచురింపబడ్డాయని తెలిపారు. వీటిలో 150 పిల్లల కథలు ఉండడం విశేషమన్నారు. ఆర్.సి. కృష్ణస్వామి రాజు తిరుపతి జిల్లా పుత్తూరు శల్య వైద్య కుటుంబానికి చెందినవారన్నారు.

'ఉక్కు' పనుల్లో కదలిక!

- వాణిజ్య, పరిశ్రమల శాఖ జిఒ131 జారీ
- 2026 జనవరి నుంచి నిర్మాణ పనులు
- 2034 నాటికి రెండవ దశ పూర్తి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు కడప ఉక్కు పరిశ్రమ పనుల్లో కదలిక వచ్చింది. జిల్లాలోని జమ్మలమడుగు మండల పరిధిలోని సున్నపురాళ్లపల్లి-పెద్దదండ్లూరు గ్రామాల పరిధిలోని 1,350 ఎకరాల విస్తీర్ణంలో జెఎస్‌డబ్ల్యూ రూ.4,500 కోట్లతో ఫేజ్-1, రూ.11,500 కోట్లతో ఫేజ్-2 దశ వెరసి రూ.16,350 కోట్లతో మూడు టన్నుల సామర్థ్యంతో కూడిన ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులు చేపట్టాలని రాష్ట్ర వాణిజ్య పరిశ్రమలశాఖ ప్రతిపాదనలు చేసింది. ఈమేరకు జివో ఎంఎస్ 131 ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ఈనెల 12న స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ బోర్డు మీటింగ్‌లో ప్రత్యేక ప్యాకేజీతో కూడిన ప్రోత్సాహకాలను కల్పించాలని తీర్మానించింది. 2025 సెప్టెంబర్‌లో ఫేజ్-1 పనులకు అప్రూవల్ ఇవ్వనుంది. 2026 జనవరి నుంచి 2028 ఆగష్టు నాటికి మొదటి దశ ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల్ని పూర్తి చేయనున్నట్లు పేర్కొంది. 2030 సెప్టెంబర్ నుంచి 2033 నాటికి ఫేజ్-2 పనుల్ని పూర్తి చేయనున్నట్లు ఉత్వర్వుల్లో పేర్కొంది. 2031 జనవరి నుంచి 2033 ఆగష్టు నాటికి రెండవ దశ ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల్ని పూర్తి చేయనున్నట్లు తెలిపింది. ఉక్కు పరిశ్రమ నిర్మాణ కార్యకలాపాల దశ నుంచి అనుమతులు, నిర్మాణ పనులు, యాంత్రీకరణ, కార్యకలాపాల నిర్వహణ, ప్రొడక్షన్ వంటి కార్యకలాపాలు 20 29 నుంచి 2034 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపింది. వీటితోపాటు జమ్మలమడుగు మండలంలోని సున్నపురాళ్లపల్లి- పెద్దదండ్లూరు గ్రామాల సమీపంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి డబుల్ సర్క్యూట్ విద్యుత్ లైన్ల నిర్మాణానికి 400 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉన్నట్లు పేర్కొంది. దీంతోపాటు గండికోట, మైలవరం జలాశయాల నుంచి రెండు టిఎంసిల నీటి సరఫరాకు పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించింది. ఎన్‌హెచ్ - 67 రహదారిని 12 కిలోమీటర్ల మేర నాలుగు వరుసలుగా అభివృద్ధి పరచాల్సి ఉన్నట్లు తెలిపింది. పిఎం గతిశక్తి పథకం కింద ముద్దనూరు రైల్వేస్టేషన్ (ప్రొద్దుటూరు -యర్రగుట్ల రైల్వేస్టేషన్) సదుపాయాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. వైఎస్ఆర్ స్టీల్ కార్పొరేషన్‌కు లభించిన సదుపాయాలను రాయలసీమ స్టీల్ కార్పొరేషన్‌కు భేషరతుగా బదిలీ చేయాలి. ఉక్కు ఉత్పత్తి, మెటీ రియల్ రవాణా సంబంధిత అంశాలపై సముద్ర పోర్టుల నుంచి అనుమతి ఇవ్వాలి. వైఎస్ఆర్ కార్పొరేషన్‌కు దఖలు పడిన 1,100 ఎకరాలను రాయల సీమ స్టీల్ కార్పొరేషన్ పేరిట ఎకరా రూ.ఐదు లక్షల చొప్పున కొనుగోలుకు బేషరతుగా అనుమతులు ఇవ్వాల్సి ఉన్నట్లు పేర్కొంది. పైన పేర్కొన్న సదుపా యాలతోపాటు మరో 200 ఎకరాల్లో ఎపిఐసిసి కాస్ట్ బేసిస్ తరహాలో టౌన్ షిప్ నిర్మాణానికి సహకరించాలి. వీటితోపాటు టైలర్ మేడ్ సదుపాయాల తరహాలో పెట్టుబడులకు, ఇత్యాది కాలపరిమితి నిబంధనలను అమలు చేయ నున్నట్లు పేర్కొనడం గమనార్హం.

ప్రతి గడపలోనూ ఆనందమే

'సుపరిపాలన తొలిఅడుగు'లో మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - పుల్లంపేట

కూటమి పాలనలో ప్రతి గడపలోనూ ప్రజలు ఆనందంగా గడుపుతున్నారని నీటి పారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఓబులవారిపల్లి మండల పరిధిలోని మంగంపేటలో ఆదివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఆయన మంగంపేటలో గడపగడప తిరిగి ప్రభుత్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొన్ని ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని, ప్రజల శ్రేయస్సును ముఖ్యమని చెప్పారు. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని ఇది ప్రజలు కుటుంబ ంపై చూపుతున్న నమ్మకానికి నిదర్శనమని చెప్పారు. ప్రజల ఆశయాలను నెరవేర్చడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. రూపానంద రెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు అభివృద్ధి పథంలోకి తీసుకురావలనే దృఢ సంకల్పంతో రైతన్నల కష్టాలను తీరుస్తూ పంట భూములకు సోమశిల బ్యాక్ వాటర్ అందేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడుకు విజ్ఞప్తి చేశారు. అనంతరం రూపానందరెడ్డి స్వగృహమైన ముక్కావారి పల్లి గ్రామానికి విచ్చేసిన మంత్రికి స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, వరలక్ష్మి, విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి స్వాగతం పలికారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు, పసుపులేటి వెంకటరమణ, సౌభాగ్యవతి, అనిత దీప్తి, వెంకటేశ్వరరాజు, వాసుదేవ రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఘన స్వాగతం పలికారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి నిమ్మల విచ్చేసిన సందర్భంగా కస్తూరితో పాటు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతి విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, తదితరులు గజ మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి రమణ, లారీ సుబ్బరాయుడు, అజయ్ బాబు, పి.కె. నాయుడు పాల్గొన్నారు.

కడప నగరంలో పర్యటిస్తున్న మంత్రి నిమ్మల రామనాయుడు

35వ డివిజన్‌లో పర్యటించిన మంత్రి

ప్రజాశక్తి - కడప అర్బన్

సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం కడప నగరంలోని 35వ డివిజన్‌లో పర్యటించారు. పెద్దదర్గా నకాస్ నుంచి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ అమలు అవుతూ ఉన్నాయని చెప్పారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి రూ.13వేలు తల్లుల ఖాతాల్లో జమ అయిందని తెలిపారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డితో కలిసి కెసి కెనాల్, బుగ్గవంక పరిశుభ్రత పనులను పరిశీలించారు. అల్మాస్‌పేట బ్రిడ్జి పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, కడప క్రికెట్ స్టేడియం చైర్మన్ శ్రావణ్‌రాజు రెడ్డి, 35వ డిడిజన్ ఇన్‌చార్జ్ మన్సూర్ అలిఖాన్, జిలానీబాష, బండి బాబు, సుబ్బరాయుడు, రాఘవ, డాక్టర్ నిజాముద్దిన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాల కోసం మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - కడప

భవిషత్తు తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అడిషనల్ కమిషనర్ రాకేషచంద్ర పేర్కొన్నారు. కడప నగరం 48 డివిజన్ కృపా కాలనీలో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ ఆధ్వర్యంలో చర్చి వద్ద ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం, సిసి కెమెరాలు ప్రారంభోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్, తాలుక పోలీస్ స్టేషన్ ఎస్ఐ తాహిర్ హుస్సేన్ తమ సిబ్బందితో హాజరైయ్యారు. చర్చి ప్రాంగణంలో ఉన్న సిసి కెమెరాలను తాలూకా ఎస్ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ నాటిన మొక్కలు అద్భుత రీతిగా భవిష్యత్ తరాల వారికి ఉపయోగపడతాయ చెప్పారు. కృపా కాలనీ, బుడగజంగం కాలనీల లోని సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఆర్.అశోక్ కుమార్, బుడగజంగం సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు డి.శ్రీరాములు, సంఘ పెద్దలు పి.రవితేజ, నరసయ్య, శాంతిరాజు, రోజా, సరళ, సుగుణమ్మ, వెంకటరమణ, అల్లూరమ్మ పాల్గొన్నారు.

తలపడుతున్న చిత్తూరు నెల్లూరు జట్లు

కర్నూలుపై అనంతపురం జట్టు విజయం

ప్రజాశక్తి - కడప

ఎసిఎ సౌత్ జోన్ అండర్ -16 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా కెఒఆర్‌ఎం క్రికెట్ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో కర్నూలు జట్టుపై 221 పరుగుల తేడాతో అనంతపురం జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో అనంతపురం జట్టు 210 పరుగులు చేసింది. కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 125 పరుగులు చేసింది. ఏడు వికెట్లు నష్టానికి 257 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో బ్యాటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు రెండవ ఇన్నింగ్స్ లో 70.4 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 295 పరుగులు చేసి డిక్లేర్ ప్రకటించింది. ఆ జట్టులోని సాత్విక్ 131, దేవాన్సు 41 పరుగులు చేశారు. కర్నూలు జట్టులోని జితేష్ వర్ధన్ మూడు, వివేక్ మూడు వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన 49.1 ఓవర్లలో 159 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయి ఓటమి చెందింది. అనంతపురం జట్టులోని కిరణ్ కుమార్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి ఆరు వికెట్లు తీసుకున్నాడు, సంజయ్ రెండు వికెట్లు తీసుకున్నాడు.

వై.ఎస్.రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో చిత్తూరు, నెల్లూరు జట్ల నిర్వహించిన వేరొక మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో చిత్తూరు జట్టు 270 పరుగులు చేసింది. నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 288 పరుగులు చేసింది. వికెట్ నష్టపోకుండా 40 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు రెండవ ఇన్నింగ్స్ లో 99.0 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 414 చేసింది. ఆ జట్టులోని హర్ష 167 పరుగులు (సెంచరీ), తనీశ్వర్ టెండూల్కర్ (102) పరుగులు సెంచరీ చేశారు. నెల్లూరు జట్టులోని సుశాంత్ రెండు, రిత్విక్ రెండు వికెట్లు తీసుకున్నారు. మ్యాచ్ డ్రాగా ముగిసింది.

విద్యుత్ లైన్లకు దూరంగా ఉండండి : ఎస్ఇ

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న ఎస్ఇ రమణ

గాలులకు తెగిపడిన విద్యుత్తు లైనులకు దూరంగా ఉంటూ స్వయంగా మరమ్మతులు నిర్వహించకుండా సంబంధిత విద్యుత్ అధికారులకు కానీ, సిబ్బందికి కానీ తెలియజేసి వారిద్వారా పరిష్కరించుకుని విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి సుపరింటెండింగ్ ఇంజినీర్ ఎస్.రమణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సౌకర్యార్థం వాట్సప్ ద్వారా వాలిపోయిన విద్యుత్ స్తంభాలు, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్తు లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యల పరిష్కారం కోసం ఒక ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. వాట్సాప్ నెంబర్ 9440814264 కు పై విద్యుత్ సమస్యలపై వాటి ఫొటోలు, ఫిర్యాదు దారుని పేరు, గ్రామం, మండలం, వారి మొబైల్ నెంబరును పంపితే హెల్ప్‌డెస్క్ ఉన్నటువంటి సిబ్బంది సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారం అయ్యేవరకు అనుసరిస్తారని తెలియజేశారు. సమస్య యతీవ్రతను బట్టి విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు పై వాట్సాప్ నెంబర్‌ను ఉపయోగించుకొని తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎరువుల దుకాణాల డీలర్లపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కాశినాయన : పోరుమామిళ్ల ప్రాంతంలో యూరియా, పాస్పెట్‌లను అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్ల పైన చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలో రైతులకు యూరియా, ఫాస్పేట్ రూ. 250 ధర ఉంటే రూ. 450 అధిక ధరలకు విక్రయిస్తూ దగా చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు ఎక్కువ ధరలకు అమ్ముతున్న డీలర్ల పైన వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పొగలను అదుపులోకి తెస్తున్న రైల్వే, ఫైర్ సిబ్బంది

జయంతి ఎక్స్‌ప్రెస్ రైలులో పొగలు

అదుపులోకి తెచ్చి ఫైర్, పోలీసు సిబ్బంది

ప్రజాశక్తి - నందలూరు

కన్యాకుమారి నుంచి పూణే వెళ్తున్న జయంతి ఎక్స్‌ప్రెస్ రైలులో పొగలు వ్యాపించాయి. సిబ్బంది గుర్తించి ఫైర్, రైల్వే పోలీసులు పొగలను అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటన ఆదివారం ఉదయం నందలూరు రైల్వే కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలు.. జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు కన్యాకుమారి నుంచి పూణేకు బయలు దేరింది. నందలూరు సమీపంలోని హస్తవరం వద్దకు చేరుకోగానే 3 ఎసి కోచ్ నెంబర్ (22324) బోగి కింద పొగలు రావడానికి గమనించిన స్టేషన్ సిబ్బంది నందలూరు స్టేషన్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన నందలూరు స్టేషన్ మేనేజర్ కమలాకర్, స్టేషన్ మాస్టర్ మురళీమోహన్ రాజంపేట ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. రైలు లోకో పైలట్, గార్డ్‌తో వాకీ - టాకీలో మాట్లాడి ట్రైన్‌ను నందలూరు రైల్వే గేట్ దగ్గర ఆపి రాజంపేట ఫైర్ సిబ్బందితో పొగలను అదుపు చేశారు. బి-2 ఎసి కోచ్ బ్రేక్స్ సరిగా రిలీజ్ కాకపోవడం వల్ల ఈ మంటలు వచ్చాయని రైల్వే అధికారులు తెలియజేశారు. రైల్వే సిబ్బంది బ్రేక్స్ రిలీజ్ చేసుకొని తిరిగి రైలును కదిలించారు. సరైన సమయంలో రైల్వే సిబ్బంది అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

రాష్ట్రాన్ని పాలించేది టిడిపి ప్రభుత్వమే

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పాలించేది టిడిపి ప్రభుత్వమేనని, ఇందులో బిజెపి భాగస్వామ్యం మాత్రమేనని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అన్నారు. ఆదివారం జిల్లా పర్యటనటకు వచ్చిన ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నగరంలోని ఆదిత్యా కల్యాణమండపంలో నిర్వహించిన బిజెపి జిల్లా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉన్నా అది టిడిపి ప్రభుత్వంగా చూడాలని పేర్కొ న్నారు. ఇందు బిజెపి భాగస్వామి మాత్రమేనని తెలిపారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినా రాయణరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అరెస్టుకు ముహూ ర్తం దగ్గర పడిందని చెప్పారు. లిక్కర్ స్కాంలో వేలకోట్లు అవినితి చోటుచేసుకుందని వెల్లడైందన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ కుటుంబంతోనే సతీష్‌రెడ్డికి ప్రాణహాని

ప్రజాశక్తి- కడప అర్బన్ : వైఎస్ కుటుంబంతోనే సతీష్ రెడ్డికి ప్రాణ హాని ఉందని మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి అన్నారు. ఆదివారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్ రెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలపై మండిపడ్డారు. మంత్రి నారాలోకేష్ ఏనుగు లాంటి వారని, అలాంటి నేతను చూసి కుక్కలు మొరుగుతున్నట్లు మీరే మాట్లాడుతున్నారని చెప్పారు. సతీష్‌రెడ్డి వెంట వెళ్లింది ఐదుశాంత క్యాడర్ మాత్రమేనని, మిగిలిన 95శాతం తమతోనే ఉందని చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలలో పోటీకి బయపడి పారిపోయిన వ్యక్తి సతీష్ అన్నారు. పదవి కోసం మీరు చేస్తే ఒకలా ఇతరులైతే ఒకటా అన్నారు. లోకేష్‌కు సతీష్‌రెడ్డిని టార్గెట్ చేయాల్సిన అవసరం ఏం ఉందని పేర్కొన్నారు. 25 ఏళ్ల ఇన్‌ఛార్జిగా పనిచేసిన వ్యక్తి గత ఎన్నికల్లో జగన్ మెజారిటీని తగ్గించామా లేదా గుర్తు తెచ్చుకోవాలని చెప్పారు.

కడప ఉక్కుపై గళం విప్పాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - బద్వేలు : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో రాష్ట్రంలోని ఎంపీలు కడప ఉక్కు పై గళం విప్పాలని తదనంతరం ఉక్కుకు నిధులు రాబట్టాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. ఆదివారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కడప ఉక్కు పైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీ ఇంత వరకు అమలు కాలేదు అన్నారు. విభజన హామీ అయినా కడప ఉక్కు పైన కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూడా ప్రభుత్వాలు మారుతున్నా ఉక్కు నిధులు రాబట్టడంలో విఫలం చెందాయి అన్నారు. ఉక్కు శిలాఫలకాలకే పరిమితం అవుతున్నాయని వాపోయారు. కానీ వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పరిశ్రమ ఏర్పాటుకు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో అయినా మన రాష్ట్ర ఎంపీలు కడప ఉక్కు పరిశ్రమ పైన గళం విప్పి నిధులు రాబట్టాలని వారు కోరారు. కడప ఉక్కు కోసం రాబోవు రోజులలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

హరిప్రియ లాడ్జి పునఃప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న పుత్తా సాయి నరసింహారెడ్డి

నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ వద్ద ఉన్న హరిప్రియ లాడ్జి, హోటల్‌ను పునః ప్రారంభించామని నిర్వాహకులు పుత్తా సాయి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లాడ్జిలో మీడియాతో మాట్లాడారు. రెండు, మూడు సంవత్సరాలుగా రెన్యూవేషన్ పనులు కొనసాగాయని తెలిపారు. గతంలో హరిప్రియ భోజనానికి ఎంత పేరు ఉందో అదే క్వాంటిటీతో మళ్లీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. గతంలో ఆదరించినట్లే ఇప్పుడు ఆదరించాలని కోరారు.

ప్రజలకు సేవ చేయాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న ఎస్‌పి అశోక్ కుమార్

ప్రజలకు తమ వంతుగా సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఎ.జె. ఎంటర్‌ప్రైజెస్‌ను ప్రారంభి ంచడాన్ని స్వాగతిస్తున్నామని ఎస్‌పి ఇ.జి. అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం నాగరాజుపేటలో అజయ్‌రెడ్డి, జస్వంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఎ.ఎల్.స్టూడియోస్, ఎ.జె. ఎంటర్‌ప్రైజెస్‌ను ఎస్‌పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బిజీ జీవితాన్ని గడుపుతూ వివిధ పనులు చేసుకోలేక సతమతమవుతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో వివాహ, జన్మదిన ఫంక్షన్లను వైభవోపేతంగా నిర్వహించడంతోపాటు కార్పొరేట్ ఈవెంట్స్ ఏర్పాటు, మ్యాట్రిమోనీ నిర్వహణ, చిన్నారుల అత్యుత్తమ ఫోటోగ్రఫీని అందుబాటులోకి తీసుకు రావడం సంతోషదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ వీరి సేవలను సద్వినియోగం చేసుకుని జీవితంలో కొత్త అనుభూతిని పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగర ప్రముఖులు, స్థానికులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు యువకులు పాల్గొన్నారు.

తౌహిద్ ఖాన్ సేవలు హర్షణీయం

ఆడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర సలహాదారులు ఫరీష్ ఖాన్

ప్రజాశక్తి - కడప అర్బన్

అబ్దుల్ కలా మ్ సేవా సమితి స్థాపించి ఎంతో మందికి చేయూతనిస్తున్న సమితి అధ్యక్షులు తౌహిద్‌ఖాన్ సేవలు హర్షణీయమని ఆడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర సలహాదారులు పి.షరీఫ్‌ఖాన్ అన్నారు. ఆదివారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలామ్ 10వ వర్ధంతి సందర్భంగా నగర శివార్లలో ఉన్న బృందా వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షరీఫ్‌ఖాన్ మాట్లాడుతూ భారతదేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని తెలిపారు. అబ్దుల్ కలామ్ మీద ఉన్న అభిమానంతో తన కుమారుడు తౌహిద్ ఖాన్ మిత్రులతో కలిసి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. యువత మంచి మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను కొనసాగించాలని పిలుపు నిచ్చారు. కలాం వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని తెలిపారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు, ఆడిటర్ తౌహింద్ ఖాన్, ఎస్‌ఆర్‌పి ఆర్గనైజేషన్ అధ్యక్షులు ప్రదీప్, వాహిద్ ఖాన్, షాహిద్ ఖాన్, బాల సుబ్బయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న షరీఫ్‌ఖాన్

వన్యప్రాణుల పరిరక్షణకు ప్రాధాన్యత

- అభయారణ్యాల అభివృద్ధిపై ఫోకస్
- పులి జాతుల సంరక్షణకు పెద్దపీట
- కడప డిఎఫ్ఒ వినీత్‌కుమార్ వెల్లడి

ప్రజాశక్తి - కడపప్రతినిధి

జిల్లాలోని వన్యప్రాణుల సంరక్షణకు పెద్దపీట వేయడమైంది. వైల్డ్‌లైఫ్ హ్యాబిట్యుయేట్ డెవలప్‌మెంట్ పేరుతో అడవులు, వన్యప్రా ణుల అభివృద్ధికి పెద్దఎత్తున కృషి చేయడమైంది. ఇందులోభాగంగా టైగర్ కారిడార్‌ను అభివృద్ధి పరచడం, పులుల సంరక్షణకు అవసర మైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో పులుల గణన నుంచి వాటి సంరక్షణ చర్యలను తీసుకోవడమైంది. పులుల అభివృద్ధి కారణంగా జీవావరణ, పర్యావరణ, వాతావరణ సమతుల్యత సాధ్య మవుతుంది. జీవావరణ సమతుల్యత కారణంగా సకాలంలో వర్షాలు కురవడం, సంమృద్ధిగా పంటలు పండటానికి అవకాశం ఉంది. దీనికితోడు ఈనెల 29న బుధవారం అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవం నేపథ్యంలో కడప డిఎఫ్ఓ వినీత్‌కుమార్‌తో ప్రజాశక్తి ముఖాముఖి...

ముఖా ముఖి..

వన్యప్రాణుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలేమిటి?

జిల్లాలోని అటవీప్రాంతాల్లో గడ్డి భూములను పెంచడం, నీటి కుంటలను, చెక్‌డ్యామ్‌లను అభివృద్ధి చేయడం ద్వారా వన్యప్రాణుల పరిరక్షణకు కృషి చేస్తున్నాం. తాగునీరు, ఆహారపు వసతులు అందుబాటులోకి తెస్తాం. ఫలితంగా వన్యప్రాణులు అభివృద్ధి చెందుతాయి. బేస్ క్యాంపులను ఏర్పాటు చేయడం, అటవీ సిబ్బంది నిరంతర పెట్రోలింగ్ ద్వారా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడమైంది. దీంతోపాటు పర్యావరణం, అటవీ చట్టాలపై అవగాహనా సదస్సులు, ర్యాలీలను నిర్వహిస్తారు.

పులుల గణన వివరాలు తెలపండి?

2025లో ఫేజ్-4లో టైగర్ మానిటరింగ్‌లో భాగంగా పులుల గణన చేపట్టాం. జిల్లాలోని అటవీ ప్రాంతాల్లోని వన్యప్రాణుల ఆవాసాలలో కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేయడం ద్వారా పులుల గణన చేపట్టా. దీని ఆధారంగా మూడు నుంచి నాలుగు పులులు సంచరిస్తున్నట్లు గుర్తించాం. పులుల సంరక్షణ కొరకు గడ్డి భూములను అభివృద్ధి పరచడం, తాగునీటి కుంటలు, సాసర్ ఫిట్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా పులులను సంరక్షించే ప్రయత్నం చేస్తున్నాం. వన్యప్రాణులను వేటాడిన వారిపై చట్టపర మైన గట్టి చర్యలు తీసుకుంటాం.

వన్యప్రాణులు ఆవాసాలపై మాట్లాడండి?

జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో పులులతోపాటు చాలారకాల జంతుజాతులు ఉన్నాయి. ఇందులో భాగంగా చిరుతపులి, ఎలుగు బంటి, కొండగొర్రెలు, దుప్పులు, అడవి పందులు, నెమళ్లు, కొండ కోళ్లు, అడవిపిల్లులు, కుందేళ్లు, రేసుకుక్కలు, కణుతులు, ముళ్ల పందుల తోపాటు వివిధ రకాల పక్షి, వృక్షజాతులు ఉన్నాయి.

జిల్లా అడవుల విస్తీర్ణం గురించి తెలపండి?

జిల్లాలో కడప, ప్రొద్దుటూరు, రాజంపేట డిఎఫ్ఒ పరిధిలో 4.7 లక్షల హెక్టార్లలో అడవులు విస్తరించి ఉన్నాయి. ఇందులో కడప డివిజన్‌లో 1.73 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి.

అగ్నిప్రమాదాల నివారణకు తీసుకుంటున్న జాగ్రత్తలేమిటి?

జిల్లాలో అగ్నిప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాం. ముందుజాగ్రత్త చర్యగా ఫైర్‌లైన్ చేయడం జరుగుతోంది. పాత ఫైర్ లైన్ విధానాన్ని నిర్వహిస్తూనే ఆరు మీటర్ల వెడల్పుతో ఫైరింగ్‌లైన్స్ ఏర్పాటు చేశాం. ఫలితంగా అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యమవుతుంది.

అభయారణ్యాల అభివృద్ధి తీరుతెన్నులపై స్పందించండి?

జిల్లాలో లంకమల, పెనుశిల నరసింహ అభయారణ్యాలు ఉన్నాయి. వీటి పరిధిలో అగ్నిప్రమాదాల నివారణకు విశేష ప్రాధాన్యత ఇవ్వడం దగ్గర నుంచి ఇందులోని వన్యప్రాణుల అభివృద్ధికి పటిష్ట నిఘా, ఆహార సదుపాయాలు, తాగునీటి వసతులు, అభయారణ్యాల సమీపంలోని గ్రామీణులకు వన్యప్రాణుల సంరక్షణ పట్ల అవగా హన కల్పించడం, చైతన్యాన్ని రగిలించేలా ర్యాలీలను నిర్వహించడం జరుగుతోంది. తద్వారా జీవావరణ వ్యవస్థను మెరుగుపరచడంపై దృష్టి సారించాం.

బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీపై వివరిస్తున్న బాబురెడ్డి

రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి - లింగాల

అబద్ధాలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని వైసిపి మండల కన్వీనర్ అంబకపల్లె బాబురెడ్డి విమర్శించారు. లింగాల బస్టాండు సమీపంలో ఆదివారం బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ లోగోను ఎంపిపి రమాదేవితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఇచ్చిన హామీల్లో అందని వాటి వివరాలను లోగోలో ప్రస్తావించారు. అనంతరం బాబురెడ్డి మాట్లాడుతూ సూపర్‌సిక్స్ అమలు చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప, ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, వెలిదండ్ల మల్లికేశవరెడ్డి పాల్గొన్నారు.

శిక్షణకు వెళుతున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి - సింహాద్రిపురం

సింహాద్రిపురం ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి నెలరోజులపాటు శిక్షణ నిమిత్తం శ్రీకాళహస్తికి వెళ్లనున్నారు. ఆయన ఇటీవలే ప్రమోషన్‌పై ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ప్రమోషన్ పొందిన 14 మంది ఎంపిడిఒలకు శిక్షణ ఇవ్వనున్నారు. వివిధ అంశాలపై సమగ్రంగా విధి నిర్వహణలో తీసుకోవలసిన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కాలంలో పులివెందుల ఎంపిడిఒ కృష్ణమూర్తి ఇన్‌ఛార్జిగా వ్యవహరించనున్నారు.

నిత్య అన్నదానానికి విరాళం అందజేస్తున్న దక్షిణామూర్తి కుటుంబ సభ్యులు

గండిలో నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

ప్రముఖ పుణ్యక్షేత్రం గండి శ్రీవీరాంజనేయ స్వామి శాశ్విత నిత్యాన్నదాన పథకానికి ఆదివారం పులివెందుల పట్టణానికి చెందిన పబ్బతివారి శ్రీకృష్ణ జ్యువెలర్స్ పబ్బతి రాధాకృష్ణమూర్తి జ్ఞాపకార్థం కృష్ణవేణమ్మ కుమారుడు దక్షిణామూర్తి ధర్మపత్ని లక్ష్మీ ప్రసన్న రూ.1,01,116 నగదు విరాళంగా ప్రకటించారు. ఆ మొత్తాన్ని దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణతేజ, ప్రధాన అర్చకులు వర్తి కేసరి స్వామి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. ఆలయ పాలకమండలి పబ్బతి బిందు సాగర్, ప్రత్యేక ఆహ్వానితు సభ్యులు పీర్ల కొండారెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి శ్రావణ శనివారం రూ.13 లక్షలు ఆదాయం

శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా మొదటి శనివారం గండి క్షేత్రానికి భక్తుల నుంచి రూ.13.12,204 ఆదాయం వచ్చినట్లు దేవస్థాన సహాయ కమిషనర్ జె.వెంకటసుబ్బయ్య తెలిపారు. శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ప్రొద్దుటూరుకు చెందిన గంజికుంట రాజమోహన్ జ్ఞాపకార్థం ఆయన ధర్మపత్ని వరలక్ష్మీ, మనవడు ఉదయ్‌కిరణ్, మనవరాలు లక్ష్మీప్రియ రూ.1,01,116 విరాళం నగదు రూపంలో చెల్లించారన్నారు. సేవ టిక్కెట్లు, లడ్డూ, పులిహోర, అన్నదాన చందా, తాత్కాలిక అంగళ్లు, తాత్కాలిక హుండీల ద్వారా ఆ మొత్తం వచ్చిందన్నారు.

లాంగ్ జంప్ చేస్తున్న క్రీడాకారుడు

జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయవంతమయ్యాయి. స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో స్త్రీ, పురుషులకు జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లా నలుమూలల నుండి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరికి 100 మీ, 200 మీ, 400 మీ, ఎనిమిది వందల మీ, లాంగ్ జంప్, జావలిన్ త్రో, షాట్ పుట్, హై జంప్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు అందించారు. రాష్ట్రస్థాయి క్రీడలకు 40 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరు ఆగస్టు 9, 10, 11 తేదీల్లో బాపట్లలో జరగబోయే ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు నాగూర్ బాషా, శివారెడ్డి, సుబ్బయ్య, ఎర్రన్న, శంకర్, బి.బాషా, నాగేశ్వరరావు, ఖాదర్ రెడ్డి, దిలీప్, కోచ్ వివేకానంద రెడ్డి, సీనియర్ క్రీడాకారులు రబ్బాని, భార్గవ్ సహకరించారని, వారందరికీ బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి అహ్మద్ బాషా, జిల్లా అథ్లెటిక్స్ సంఘం ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి ఒక్కరికీ పోషకాహారం అవసరం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు, పరిసర ప్రాంత ప్రజలకు కొత్త రుచులను పరిచయం చేయడం హర్షణీయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి సిఎం సురేష్ నాయుడు, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక హోమస్‌పేటలో నూతనంగా ఫ్రాన్‌బైట్ సంస్థకు చెందిన మొదటి ఫ్రాంచైజ్‌ను ముఖ్యఅతిథులుగా ఆదివారం వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఫ్రాన్‌బైట్ సంస్థ చైర్మన్ మల్లు శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పోషకాహార విలువలు కలిగిన రొయ్య, చేపలతో మానవ శరీరానికి ఎన్నో లాభాలున్నాయన్నారు. కార్యక్రమంలో ఫ్రాంచైజ్ నిర్వాహకులు సుభాష్, మైసూరయ్య, బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు పాల్గొన్నారు.

ఫ్రాన్‌బైట్ ఫ్రాంఛైజ్ ప్రారంభిస్తున్న సిఎం సురేష్ నాయుడు, చల్లా రాజగోపాల్ యాదవ్

నాసిరకంగా జాతీయ రహదారి పనులు

నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్, నిర్లక్ష్యంగా ఎన్‌హెచ్ అధికారులు

ప్రజాశక్తి - ముద్దనూరు

అభివృద్ధిలో భాగంగా మండల కేంద్రం ముద్దనూరులో జరుగుతున్న జాతీయ రహదారి రోడ్డు విస్తరణ, మురుగు కాలువ, ఫుట్‌పాత్ నిర్మాణం పనులు నాసిరకంగా జరుగుతున్నాయి. కట్టడాలు చెక్కు చెదరకుండా ఉం డేందుకు సిమెంట్ నిర్మాణాలు చేసేప్పుడు గోడలు, స్లాబ్‌కి నీరు బాగా పట్టాల్సిన అవసరం ఉంది. నాలుగు రోడ్ల నుంచి రైల్వే గేటు వరకు మురుగు కాలువ గుంత తీసి కాంక్రీటు వేసి సైడ్ గోడలు ఏర్పాటు చేసిన వెంటనే పైన స్లాబ్ వేస్తు న్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫుట్‌పాత్ పైన ఏర్పాటు చేస్తున్న టైల్స్ అప్పుడే పైకి లేస్తున్నాయని చర్చించుకుం టున్నారు. 15 రోజులు వాటర్ క్యూరింగ్ చేయాల్సి ఉంది. కాంట్రాక్టర్ అసలు వాటర్ క్యూరింగ్ చేయకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని స్థానికులు ఆరోపి స్తున్నారు. కాంట్రాక్టర్ రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారం పనులు చేస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్ పనులు నాసిరకంగా చేస్తున్నా.. సంబంధిత ఎన్‌హెచ్ అధికారులు చూసీచూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. నాసిరకంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అధిక ధరలకు యూరియా, విత్తనాలు విక్రయం

మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి కె.సత్యనారాయణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, విత్తనాలు విక్రయించాల్సి ఉండగా.. పట్టణంలో ఫర్టిలైజర్ దుకాణ యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి అధిక ధరలకు విక్రయిస్తున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. నిత్యం పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహ రిస్తు న్నారన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల్లో రైతులు వరి పంటను అధికంగా సాగు చేస్తారు. పంట దిగుబడి కోసం పెద్ద మొత్తంలో యూరియా వినియోగిస్తారు. వీటిని దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నారన్నారు. నిబంధనల ప్రకారం 47కిలోల బస్తా రూ.360 అమ్మాల్సిన యూరియాను రూ.470 పైగా అమ్ముతున్నారన్నారు. తాము చేస్తున్న మోసానికి ఆధారాలు లభించకూడదని రైతులకు అందించే రశీదులో మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధరను వేస్తున్నారన్నారు. ఇదేంటని అడిగిన రైతులకు ఇష్టం ఉంటే కొనుగోలు చేయండి, లేదంటే వెళ్లిపోండని బెదిరిస్తున్నారన్నారు. ఫర్టిలైజర్ షాపుల దగ్గరికి యూరియా నిమిత్తం వెళితే ఒక బస్తా కూడా లేదని చెప్పి, ఎక్కువ ధరకైతే ఇస్తున్నారన్నారు. రైతులు సరైన పంటలు, గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటా ఉంటే ఈ ఫర్టిలైజర్స్ షాపులు మాత్రం కోట్లు గడించి రైతులతో చెలగాట మాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాసిరకం విత్తనాలు ఇచ్చి అవి మొలక రాక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీళ్ల మందులు ఒక్కో లీటరు వేల రూపాయలు పెట్టి కొంటే కనీసం పెట్టుబడి కూడా రావడం లేదన్నారు. నాసిరకం విత్తనాలు, డూప్లికేట్ నీళ్ల మందులు, యూ రియా అధిక ధరలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలన్నారు. ఎకరాకు మూడు బస్తాలు యూరియా అవసర మవుతుందన్నారు. కానీ ప్రభుత్వం ఒక బస్తా ఇచ్చి చేతులు దులుపుకుంటా ఉందన్నారు. ప్రభుత్వమే మూడు బస్తాలు యూరియా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సమావేశంలో రవితేజ, చెన్నారెడ్డి, మహబూబాషా పాల్గొన్నారు.

ఎపిజె అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం

అబ్దుల్ కలాం చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

మాజీ భారత రాష్ట్రపతి, భారత క్షిపణి పితామహుడైన ఎపిజె అబ్దుల్ కలాం అందరికీ అదర్శం, స్ఫూర్తిదాయకమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యాలయంలో ఎపిజె అబ్దుల్ కలాం 10వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కలాం నిరాడంబరతకు, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, వేమారాజా, బద్రినాథ్, హన్సికారెడ్డి పాల్గొన్నారు.

సుబ్బలక్ష్మమ్మ మృతి బాధాకరం

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సుబ్బలక్ష్మమ్మ మృతి బాధాకరమని పిసిసి అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. సుబ్బలక్ష్మమ్మ క్రమశిక్షణతో కూడిన హుందా రాజకీయాలు చేశారని కొనియాడారు. ఆమె కుటుంబ సభ్యులు తనకు ఎంతో ఆత్మీయులని తెలిపారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళులు

ఖాజీపేట : భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్‌సి జిల్లా చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో షేక్ అహ్మద్, కరీముల్లా, రమణ, ఇంతియాజుద్దీన్ పాల్గొన్నారు.

సతీష్‌రెడ్డి మనస్తత్వం పులివెందుల ప్రజలకు తెలుసు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

సతీష్‌రెడ్డి మనస్తత్వం పులివెందుల ప్రజలకు తెలుసునని, లోకేష్ వద్ద టిడిపి నాయ కులు మెప్పు కోసమే ఆయనపై విమర్శలు చేస్తున్నారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీలు నెరవేర్చడం గురించి జబ్బలు చరుస్తూ మాట్లాడే మీరు.. ఒకసారి వైసిపి విడుదల జేసిన క్యూఆర్ కోడ్ ఓపెన్ చేసి మీ నాయకులు ఇచ్చిన హామీలు చూస్తే సిగ్గుపడాల్సిన పరిస్థితి అన్నారు. ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లా డటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ఎక్కడి గురించో మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు.. మన పులివెందులలో అభంశుభం తెలియని మైనర్ విద్యార్థులపై అక్రమంగా హత్యాయత్నం కేసు పెట్టించిన దుస్థితి టిడిపి నాయ కులదన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంతోపాటు అక్రమ రేషన్ రవాణా, పేకాట, గంజాయి, మహి ళలపై అత్యాచారాలు, భూకబ్జాలు, అనధికార మద్యం బెల్ట్ షాపులు వంటి వాటితో శాంతి భద్రతలను నాశనం చేసి భ్రష్టు పట్టించారని విమర్శించారు. పులివెందుల ప్రాంతంలో ఉన్న అన్ని నీటి ప్రాజెక్టులలో నీరు పుష్కలంగా ఉన్నా రైతులకు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతుంటే వారి గోడు ఏమాత్రం అయినా పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపో యాయని అధికారులు చెబితే పట్టిచుకొనే నాథుడే లేడన్నారు. వీటిపై తమ నాయకుడు ఎంపీ అవినాష్‌రెడ్డి తాను ఏర్పాటు చేస్తానని ముందుకు వస్తే ఆ ట్రాన్స్‌ఫార్మర్లు బిగించవద్దని అధికారులను మీరు బెదిరించలేదా అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వేముల మండల కన్వీనర్ సాంబశివారెడ్డి, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, రాష్ట్ర నూర్ బాషా సంఘం అధ్యక్షులు రసూల్, జెడ్పిటిసి బయ పురెడ్డి,తొండూరు మండల కన్వీనర్ రవీంద్రరెడ్డి, పులివెందుల మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మెన్ సర్వోత్తమరెడ్డి, లింగాల మండల కన్వీనర్ బాబురెడ్డి, వైస్ చైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, జిల్లా నాయకులు నూరుల్లా, మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి పాల్గొన్నారు.

ఆటో గంగమ్మను అభినందిస్తున్న కొండయ్య

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే ధ్యేయం

- ఆటో గంగమ్మకు అన్ని విధాలా సహకరిస్తాం

ప్రజాశక్తి - కొండాపురం రూరల్

మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే లక్ష్యమని ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లబోతుల కొండయ్య పేర్కొన్నారు. ఆదివారం కొండాపురంలోని ఆటో గంగమ్మను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో గంగమ్మ ఆటో నడుపుతూ జీవనం సాగించడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. పురుషులతో సమానంగా ఆటో నడుపుతూ పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి మహిళకు తమ ఫెడరేషన్ ఆధ్వర్యంలో త్వరలో అన్ని రకాలా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. డేరా జ్యోతి మాట్లాడుతూ ఓ సాధారణ మహిళ జీవనోపాధి కోసం ఆటో నడపడం పలువురికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ఆవుల కిషోర్, కొలిమికుంట్ల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

పార్కును అభివృద్ధి చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

స్థానిక ముద్దనూరు రోడ్డులోని తాతిరెడ్డి నరసింహారెడ్డి మెమోరియల్ పార్కును అధికారులు అభివద్ధి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ కోరారు. ఆదివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పట్టణంలో 2007లో పిల్లలు ఆడుకోవడానికి ఆహ్లాదకరంగా పార్క్ ఏర్పాటు చేశారని తెలిపారు. వాకర్స్ వ్యాయామం చేసుకోవడానికి పరికరాలు కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. కొన్నేళ్లుగా పార్క్ నిర్వీర్యంగా ఉందన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం :వైసిపి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ఎన్నికల హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లిలో రమేష్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్‌పి చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దృతరాష్ట్ర పాలన కొనసాగుతోందని శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు 175 మంది చంద్రబాబు పక్షాన అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. పులివెందులలో టిఫిన్ అనే కంపెనీకి రూ.10 కోట్ల విలువైన బైరటీస్ నిల్వ ఉంచితే రాత్రికి రాత్రి టిప్పర్లతో దొంగతనం చేశారని అన్నారు. ప్రతి పల్లెలో బెల్ట్ షాపులు విపరీతంగా పెట్టారు బెల్ట్ షాప్ వలన తాగుడు విపరీతంగా పెరిగిందన్నారు ప్రజల సంపాదనంతా తాగుడుకే ఖర్చవుతుందని అన్నారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నయవంచన చేస్తున్నారని అన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ కేలండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డిఎస్‌సి 16 వేల టీచర్ పోస్టుల కోసం పెట్టారని, అదే జగన్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 1.40 లక్షల శాశ్వత ఉద్యోగాలను కల్పించారన్నారు. 18 ఏళ్ల నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని మోసాగిం చారన్నారు. అనంతరం బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తుండడం మంచి పద్ధతి కాదని తెలిపారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళదామని అన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న సిఐ, ఎస్ఐ, సిబ్బంది

గ్రామాల్లో ఫ్యాక్షన్ వీడాలి : సిఐ

ప్రజాశక్తి - తొండూరు

గ్రామాల్లో ఫ్యాక్షన్ వీడాలని సిఐ రమణ సూచించారు. ఆ మేరకు ఆదివారం ఆయన శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇటీవల తొండూరులో చోటుచేసుకుంటున్న విభేదాలు, పాత కక్షల నేపథ్యంలో సిఐ రమణ ప్రత్యేకంగా గ్రామానికి చేరుకొని ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాక్షన్‌కు చోటు ఇవ్వొద్దన్నారు. అందరూ కలిసి సోదర భావంతో మెలగాలని సూచించారు. ఎలాంటి వ్యక్తిగత కక్షలు, విద్వేషాలు ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకూడదని తెలిపారు. సమస్యలు ఉంటే చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలన్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తోందని సిఐ పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తుల సమస్యలకు న్యాయసమ్మతంగా పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

నైతిక విలువల కమిటీ చైర్మన్‌గా రాంగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

శాసనమండలి నైతిక విలువల కమిటీ చైర్మన్‌గా శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని మండలి చైర్మన్ నియమించారు. 2025-26 సంవత్సరానికి నైతిక చైర్మన్‌గా రాంగోపాల్ రెడ్డిని నియమించడం పట్ల టిడిపి నాయకులు మైసూరారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తులకు పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు.

రైతు సంక్షేమానికి నిరంతరం కృషి

డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్

ప్రజాశక్తి - తొండూరు

సూర్యపుత్ర ఆర్గానిక్ పురుగు మందును ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

రైతు సంక్షేమం కోసం తాను నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్ పేర్కొన్నారు. మండలంలోని గంగనపల్లె వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం రీసెర్చ్ ఫౌండేషన్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రీసెర్చ్ ఫౌండేషన్ తరపున తయారు చేసిన సూర్యపుత్ర ఆర్గానిక్ పంట పురుగుమందును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సులో ఆయన మాట్లాడుతూ చదివిన చదువు, ఊరికి, దేశానికి ముఖ్యంగా రైతులకు ఉపయోగపడాలన్న ఉద్దేశంతో ఐదేళ్ల క్రితం డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించానని తెలిపారు. ఈ నేపథ్యంలో చీని, అరటి, ఇతర పండ్ల తోటల రైతులకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాలకు వెళ్లి తగిన సూచనలు ఇచ్చానని తెలిపారు. డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ వ్యవసాయ క్షేత్రంలో గోశాలను కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో బ్లూ క్రాఫ్ట్ ఎండి రాంబాబు, ధరణి బయో ఆర్గానిక్ సీఈవో సతీష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సానా కొండారెడ్డి, చక్రపాణి హాస్పిటల్ ఎండి డాక్టర్ చక్రపాణి, పలువురు శాస్త్రవేత్తలు, వివిధ ప్రాంతాల రైతులు పాల్గొన్నారు. అనంతరం వేంపల్లికి చెందిన కవి అకాడమీ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఎంఇఎఫ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పల్లె గంగాధర్

ప్రజాశక్తి - ఖాజీపేట

మాదిగ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ఎంఇఎఫ్ మండల అధ్యక్షులు పల్లె చిన్న గంగాధర్ అన్నారు. ఆదివారం ఖాజీపేటలో నూతన మండల ఎన్నిక నిర్వహించారు. ఎంఇఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జోనస్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలాజీ అధ్యక్షతన ఎన్నిక నిర్వహించారు. మండల ఎంఇఎఫ్ అధ్యక్షులుగా పల్లె చిన్న గంగాధర్, ఉపాధ్యక్షులుగా దేవదానం, ప్రధాన కార్యదర్శిగా సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శిగా రామసుబ్బమ్మ, కోశాధికారిగా బాలస్వామి, గౌరవ అధ్యక్షులుగా రవిప్రకాష్, గౌరవ సలహాదారుడిగా గంగాధర్ ఎన్నికయ్యారు.

'జింక'ను కలిసిన దావూద్

దావూద్‌ను సత్కరిస్తున్న 'జింక'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రసిద్ధ సినిమా, టీవీ నటులు, ప్రొద్దుటూరు వాసి దావూద్ ఆదివారం సాహితీవేత్త జింక సుబ్రహ్మణ్యంను మర్యాదపూర్వకంగా ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జింక సుబ్రహ్మణ్యం సినీ భవిష్యత్తు, సినిమా ముచ్చట్లు చెప్పుకున్నారు. దావూద్ మంచి నటుడని అభినందించారు. దావూద్ ఉన్నతిని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం దావూద్‌ను శాలువా కప్పి సత్కరించారు. జింకా సుబ్రహ్మణ్యం సన్మానం, ప్రేమ తనను ఎంతో ఆనందాన్ని ఇచ్చాయని దావూద్ తెలిపారు.

నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

ప్రజాశక్తి - లింగాల

మండల పరిధిలోని చిన్నకూడాల గ్రామానికి చెందిన వెన్నపూస వెంకటరెడ్డి(88) ఆదివారం మృతి చెందడంతో.. ఆయన కుటుంబ సభ్యులు భార్య కామాక్షమ్మ, కుమారుడు వేణు గోపాల్‌రెడ్డి నేత్రదా నానికి అంగీకరిస్తూ, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజుకు సమాచారమిచ్చారు. తమ సిబ్బందితో కలిసి కార్నియాలను సేకరించి హైదరాబాద్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. నేత్రదానం అంగీకరించిన వారిని సేవా సమితి సభ్యులు అభినందించారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.పి.నం. 33/2025

నల్లమేకల నాగ సురేష్, తండ్రి నాగ సుబ్బరాయుడు, డి.నెం.9/113, ఖాదరాబాదు గ్రామము, ప్రొద్దుటూరు మండలం, వై.యస్.ఆర్ కడప జిల్లా

...పిటిషనరు/డెబిటార్

Vs.

1. సిద్దారెడ్డిగారి లక్ష్మి నారాయణ రెడ్డి, తండ్రి అశ్వర్థ నారాయణ రెడ్డి
2. వరద రామ క్రిష్ణ, తండ్రి వరద కొండయ్య,
3. బైరగాని మురళి, తండ్రి చిన్న గురయ్య,
4. పట్నం రామాంజనేయులు, తండ్రి లేట్ చిన్న రాముడు,
5. సుశెట్టి సురేష్,
6. గాజుల వీరబాబు, తండ్రి వీరన్న,
7. ఒగ్గు సుబ్బరాయుడు,
8. గెల్ల సుమిత్రా దేవి, తండ్రి వెంకట సుబ్బయ్య,
9. పట్నం శేఖర్, తండ్రి లేట్ పెద్ద రాముడు,
10. షేక్ చిన్న మస్తాన్ వల్లి అలియాస్ బాను, తండ్రి లేట్ మస్తాన్ వల్లి,
11. గుండాల లక్ష్మి దేవి అలియాస్ గండికోట లక్ష్మి దేవి,

...రెస్పాండెంట్స్

12. నందిని ఆటో ఫైనాన్స్ & ఏజెన్సి

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరు పిటిషనులోని పిటిషనరు తనని ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టు యందు పై నెంబరు డెబిటార్ ఐ.పిని దాఖలు చేసి యున్నాడు. అట్టి ఐ.పి యందు ఎవరికైనా, ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి యెదుట 19-09-2025వ తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకోవలెను.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

వాయిదా తేది. 19-09-2025

మచ్చా ప్రసాద్,

అడ్వకేట్, ప్రొద్దుటూరు.